నీతి, నిజాయితీతో చర్చకు సిద్ధమా..?

- మోసపూరిత వాగ్దానాలతో సంబురాలు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

వనపర్తి టౌన్, డిసెంబర్ 3: ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిపై నీతి, నిజా యితీతో చర్చకు సిద్ధమా అని బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ప్రశ్నించారు. మంగళవారం మాజీ మంత్రి స్వగృహంలో వారు విలేకరులతో మాట్లాడుతూ అబద్ధాల హామీలు, మోస పూరిత వాగ్దానాలు చేసి తెలంగాణ ప్రజలను అరి గోస పెడుతున్నారని విమర్శించారు. ఏడాది పాలనపై విజయోత్సవాలు చేయడం సిగ్గుచేటన్నారు. తిట్ల పురా ణాలు తప్పా వాస్తవాలు ఏమి లేవని, అప్పటి ప్రభుత్వంలో మంజూ రైన నిధులతో టీయూ ఎఫ్ఐడీసీ నిధులు రూ.52కోట్లు, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.22కోట్లు మంజూరు చేసినా ఖర్చు చేయలేని దుస్థితిలో ఉందన్నారు. నాలుగు నెలల్లో రోడ్ల విస్త రణ పనులు పూర్తి చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే 90శాతం పూర్తయిన పనులను ఏడాది కావస్తున్నా పూర్తి చేయలేక పో యారని ఎద్దేవా చేశారు. ఏమి సాధించని ఎమ్మెల్యే, మున్సి పల్ చైర్మన్ విజయోత్సవాలు ఎలా నిర్వహిస్తున్నారో ప్రజ లకు చెప్పాలన్నారు. మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ నాయకుల చేతుల్లో కీలుబొమ్మగా మారారని, వార్డు మెంబర్‌గా కూడా గెలవ లేని వ్యక్తికి మున్సిపల్ అప్పజెప్పారని, మున్సిపల్ కార్యాల యాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు రూ.2500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, ఉచిత కరెంట్, విద్యార్థులకు స్కూటీలు, ల్యాబ్‌టాప్‌లు, ఇందిరమ్మ ఇండ్లు, ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. కేసీఆర్ కిట్, రైతుబంధు పథకాలు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో చిన్న గుంత కూడా పూడ్చడానికి, వీధి లైట్లు వేయడానికి నిధులు లేకుండా దోచుకుంటున్నారని, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ట్యూబ్ లైట్లు వేశారని చెప్పారు. తమ హయాంలో మంజూరైన ఐటీ టవర్‌ను వెనక్కి పంపించి విద్యార్థి జీవి తాలను నట్టేట ముంచారన్నారు. 420 అబద్ధపు హామీలతో విజయోత్సవాలు చేయడం దారుణమన్నారు. గడిచిన ఏడాదిలో వితంతువులు, వికలాంగులకు కొత్త పింఛన్ కూడా మంజూరు చేయలేదన్నారు. కొత్త కోట రోడ్డులో డ్రైనేజీలు కట్టాడానికి నిధులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తొలి అమరుడికి ఘన నివాళి

తెలంగాణ మలిదశ తొలి అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, అశోక్, కంచెరవి, రహీం, తిరుమల్, నాగన్నయాదవ్, జాత్రునాయక్, గిరి, చిట్యాల రాము, జమీల్, రాము, శ్రీను, రమేశ్, తోట శ్రీను ఉన్నారు.

వర్షం వల్ల పంటను పొలంలోనే వదిలేసిన రైతులు

నియోజకవర్గంలో మోస్తరు వర్షాలు

- పొగాకు భారీ నష్టం

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 3 : తుఫాన్ కారణంగా రెండు రోజులుగా కురుస్తున్న ఓ మోస్తరు వర్షాల వల్ల అలంపూర్ నియోజకవర్గంలో పంటలు దెబ్బతిన్నాయి. పంట చేతికి అందే సమయంలో వర్షం వల్ల నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో అలంపూర్, మానవపాడు, ఉండవల్లి, వడ్డేపల్లి మండలాల్లో సాగు చేసిన పొగాకు వర్షానికి తడిసి పోయి ముద్దగా మారింది. సోమవారం, మంగళవారం వర్షం కురియడంతో చాలామంది రైతులు ఎండబెట్టిన పొగాకు సాగును కాపాడేందుకు రైతులు పొగాకు తోర ణాలపై టార్పాలిన్లు కప్పిన ఫలితం లేకుండా పోయింది. పొగాకు సాగు మొత్తం తడిసి పోవడంతో తీవ్రనష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలంపూర్ మండలంలో పలు గ్రామాల్లో పొగాకు సాగును కత్తిర్తిస్తుంటేనే వర్షం రావడంతో రైతులు ఏం చేయాల్లో తెలియక పొలాలోనే వది లేశారు. అలాగే వర్షానికి మిర్చి పంట కూడా పూత రాలిపోవడంతో దిగుబడి రాకుండా పోతుందని వాపోతున్నారు. ఎకరాకు రూ.30వేల నుంచి రూ.60 వేల వరకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు స్పందించి పొగాకు, మిర్చి రైతులను నష్టపరిహారం జాబితాలో చేర్చి పరిహారం అందించాలని కోరుతున్నారు.

ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తరలించాలి

పెబ్బేరులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

పెబ్బేరు, డిసెంబర్ 3 : కొను గోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం ఆయన పెబ్బేరులోని సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొను గోలు కేంద్రాన్ని పరిశీలించారు. సాయిగోపాల్ రైస్ మిల్లును సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా కొను గోలు కేంద్రాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించడమే కాకుండా, కేంద్రాల్లోని ధాన్యం వర్షానికి నానకుండా టార్పాలిన్లు కప్పేయాలని ఆదేశించారు.

సాయిరెడ్డి పొలాన్ని సర్వే చేయించిన తాసీల్దార్

గోపాల్‌పేట మండలం ఏదుట్లలో సర్వే చేస్తున్న అధికారులు

వనపర్తి, డిసెంబర్ 3(నమస్తే తెలంగాణ) : గోపాల్ పేట మండలం ఏదుట్లకు చెందిన సాయిరెడ్డికి చెందిన వ్యవసాయ పొలాన్ని మంగళవారం తాసీల్దార్ తిలక్‌కుమార్‌రెడ్డి సర్వే చేయించారు. దాయాదుల మధ్య తగవుతో సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో సాయిరెడ్డి పురుగుల మందు తాగిన విషయం విధితమే. దీనిపై నమస్తే తెలంగాణలో కథనం వెలువడింది. ఈ మేరకు అధికారులు ఏదుట్ల గ్రామానికి వెళ్లి 135సర్వే నెంబర్‌లో సర్వే చేసి సాయిరెడ్డికి, అతని కుమారుడు యాది గిరిరెడ్డికి నాలుగు ఎకరాల పొలాన్ని చూయించి హద్దులు పెట్టారు. అలాగే బాటకు సంబంధించి నక్షలో బాట ధ్రువీకరణ లేదని గుర్తించారు. అయితే గతంలో ఊరచెరువు పాటు కాల్వ పొడ వూనా దానిని అనుసరించుకుని పొలాలకు వెళ్లేవారని గుర్తించారు. డిప్యూటీ ఇన్ స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్, మండల సర్వేయర్, ఆర్ఐ సంయుక్తంగా వెళ్లి రికార్డుల ప్రకారం దాయాదులకు పొలం హద్దులను చూయించారు. ఈ పంచనామా వివరాలను ఇరు వర్గాల కుటుం బాలకు అధికారులు అందజేశారు.

సర్వే పెండింగ్ డబ్బులు చెల్లించాలి

కొత్తకోట పీహెచ్‌సీలో వైద్యురాలికి వినతిపత్రం అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

మదనాపురం, డిసెంబర్ 3 : రెండేండ్లుగా ఆశవర్కర్స్‌కు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ పల్స్ పోలియో సర్వే డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు మంగళవారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని పీహెచ్సీ ఎదుట ఆందోళన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ మాట్లాడుతూ ఆశలకు రావాల్సిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఇంటర్ పరీక్షలు, గ్రూప్-3 పరీక్ష డ్యూటీలు చేసిన వారికి ఎలాంటి గౌరవ వేతనం ఇవ్వకుండా పంపించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఆశలకు రూ.18వేలు వేతనం ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా నేటికీ ఇవ్వడం లేదని తెలిపారు. తమ సమస్యలు తీర్చాలంటూ స్థానిక వైద్యురాలికి వారు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మంజుల, పుష్ప, అర్చన, సంతోష, రజిత, రేణుక, చంద్రకళ, మంజుల, చిట్టెమ్మ, భాగ్య, స్వాతి, పద్మ, శ్వేత, గీత, కాంచన, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, ANANTHA SREENIVAS, S/o. Anantha Kistaiah, R/o. 20-41, Kosgi, Behind Bus Stand, Mahabubnagar, TS-509 339. Changed My Name as ANANTHA SRINIVAS, S/o. Anantha Kistaiah.

NT-326839

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

దివ్యాంగులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జోగుళాంబగద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, డిసెంబర్ 3 : దివ్యాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరు కోవాలని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో మహిళా, స్త్రీ శిశుసంక్షేమ వికలాంగుల వయోవృద్ధుల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికి కలెక్టర్, ఎస్పీ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగవైకల్యం అనేది విజయానికి ఏమాత్రం అడ్డుకాదన్నారు. అనంతరం ఎస్పీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పారాఒలింపిక్స్‌లో భారత్ 29 పథకాలు గెలుచుకొని 18వ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలో పోలీస్ శాఖ 365రోజులు మీకు అండగా ఉంటుందని మీ గౌరవాన్ని దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో ప్రథమ బహుమతులు పొందిన వీరేశ్, అర్చన, మాధవ్‌తో పాటు అలాగే జిల్లా స్థాయిలో క్రీడా పోటీల్లో గెలిచిన 26మంది దివ్యాంగులకు మెమెంటో తోపాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉపాధి హామీ దివ్యాంగ కూలీలకు ప్రశంసాపత్రాలను కలెక్టర్,ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అధికారులు కాంతమ్మ, సుధారాణి, నర్సింహ దివ్యాంగుల సంఘం నాయకుడు చంటి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి

ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పాతబస్‌స్టాండ్ వద్ద నిర్వహించిన దివ్యాంగుల ర్యాలీని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో దివ్యాంగులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

గద్వాల అర్బన్, డిసెంబర్ 3 : ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ నుంచి 2కె రన్‌ను కలెక్టర్ సంతోష్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు,కమీషనర్ దశరథ్, అధికారులు రమేశ్ బాబు,ఆనంద్ తదితరులు ఉన్నారు.

దివ్యాంగుల ఉన్నతికి ప్రభుత్వం కృషి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, డిసెంబర్ 3 : దివ్యాంగుల ఉన్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే అనేక కార్యక్రమాలను చేపడుతోందని, దివ్యాంగులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా మెడికల్ కాలేజీ సమీపంలో 1000 చదరపు గజాలలో షెల్టర్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే కలెక్టర్ ద్వారా అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. ఎవరైనా దివ్యాంగులు వ్యాపారం పెట్టుకోవాలనుకునే, బ్యాంక్ లోన్ కోసం ప్రయత్నించేవారు తమ దరఖాస్తులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెచ్చిస్తే సిఫారసు చేస్తానని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ 2023-24 ఏడాదికి సంబంధించి జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 22మంది దివ్యాంగులకు 80శాతం సబ్సిడీతో లోన్లు ఇచ్చినట్లు తెలిపారు. డిసెంబర్ 4 కలెక్టరేట్‌లో మూడు రోజులపాటు అలింకో అనే సంస్థ ద్వారా ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేసేందుకు క్యాంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల దివ్యాంగులు నిర్వహించిన ఆటపోటీలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లక్ష్మమ్మ, మున్సిపల్ చైర్మన్ మహేశ్, డీఆర్డీవో ఉమాదేవి, ఆర్డీవో సుబ్రమణ్యం, సంక్షేమ శాఖ సిబ్బంది అరుంధతి, రాంబాబు, భాస్కర్ ఉన్నారు.

ఒక్కరోజు శిక్షణ

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వనపర్తి, గద్వాల జిల్లాల వ్యాక్సినేషన్ అధికారులు, మెడికల్ అధికారులు, ఆరోగ్య సూపర్‌వైజర్లకు టీకాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక వ్యాధిని అరికట్టడానికి శాస్త్రవేత్తలు కొన్నేండ్లపాటు కష్టపడి రూ.కోట్ల ఖర్చుతో వ్యాక్సిన్ తయారు చేస్తారని అలాంటి టీకాలు గర్భిణులు, పిల్లలకు ఒక నిర్దిష్ట సమయంలో ఇస్తేనే సమర్ధవంతంగా పనిచేస్తాయని లేక పోతే వృధా అవుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, సహాయ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు డాక్టర్ మురారీ, అజార్, డేవిడ్, జోష్న, ప్రోగ్రాం అధికారి సాయినాథ్‌రెడ్డి, పరిమళ , వంశీ, ఇతర మెడికల్ అధికారులు , సూపర్ వైజర్లు తదితరులు ఉన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్

అదుపు తప్పి కారు బోల్తా

అయిజ, డిసెంబర్ 3 : మండలంలోని మేడికొండ సమీపంలో ఓ కారు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకు పోయింది. మంగళవారం తెల్లవారు జామున కారు బోల్తా పడిందని, అందులో ప్రయాణించే వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిసింది. కారు బోల్తా పడిన విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

వడ్డేపల్లి, డిసెంబర్ 3 : కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని పైపాడులో చోటుచేసుకుంది. ఎస్సై సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పైపాడుకు చెందిన కుర్వ రాముడి కుమారుడు వై కృష్ణ (46) వ్యవసాయం చేసేవాడు. ఆయన గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. సోమవారం పొలానికి వెళ్లి తిరిగి రాక పోయేసరికి కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి చూడగా పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నట్లు గుర్తించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి

గోపాల్‌పేట, డిసెంబర్ 3 : విద్యుదాఘాతానికి గురై మహిళ మృతిచెందిన ఘటన మంగళవారం మండలంలోని మున్ననూర్ గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై నరేశ్‌కుమార్ కథనం మేరకు..గ్రామానికి చెందిన యాదమ్మ (41) ఇంటి వద్ద విద్యుత్ వైర్ తెగి విద్యుత్ స్థంభం నుంచి యాదమ్మ ఇంటికి వెళ్లే వైరుపై పడగా, సపోర్టుగా ఉండే జే వైరు తెగి పడింది. ఇది గమనించిన యాదమ్మ తెగిపడిన విద్యుత్ వైరును చేతితో పైకి ఎత్త బోయి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం చేయించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

సీహెచ్ పట్టివేత

కేటీదొడ్డి, డిసెంబర్ 3 : మండలంలోని ఓ గ్రామంలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన సీహెచ్‌ను గద్వాల ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు అక్రమంగా సీహెచ్ నిల్వ ఉంచిన ఇంట్లో మంగళవారం అబ్కారీ పోలీసులు తనిఖీ చేసి కొంత మేర సీహెచ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. గద్వాల ఎక్సైజ్ సీఐను వివరణ కోరగా దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు.

వ్యక్తికి వారం రోజుల జైలుశిక్ష

వనపర్తి టౌన్, డిసెంబర్ 3: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి వారం రోజుల జైలుశిక్ష విధించినట్లు రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రాజనగరం గ్రామానికి చెందిన రాజశేఖర్ మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడగా మంగళవారం కోర్టులో హాజరుపర్చగా జడ్జి 7రోజుల జైలుశిక్ష విధించగా మహబూబ్‌నగర్ జైలుకు తరలించామని ఎస్సై తెలిపారు.

విద్యార్థులను అభినందించిన డీఈవో

వనపర్తి టౌన్, డిసెంబర్ 3: మండలంలోని చిట్యాల ప్రాథమిక పాఠశాలను మంగళవారం డీఈవో అబ్దుల్ గని తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులను డీఈవో అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పరీక్షల అధికారి గణేష్‌కుమార్, ఏఎంఓ చంద్రశేఖర్, ఎంఈఓ మద్దిలేటి, యుగంధర్, జీహెచ్ఎం శంకరయ్య తదితరులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులను సన్మానిస్తే దేవుడిని సన్మానించినట్లే..

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, డిసెంబర్ 3: పారిశుధ్య కార్మికులను సన్మానం చేస్తే భగవంతుని సన్మానం చేసినట్లేనని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం జిల్లా కేంద్రంలోని దాచలక్ష్మయ్య పంక్షన్ హాల్‌లో పారిశుధ్య కార్మికులకు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి, కార్మికులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పాల్గొన్నారు. మున్సిపాలిటీలో ఉత్తమ సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులు శాలువాలతో సన్మానం చేసి ప్రశంసాపత్రాలను అందజేశారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు ఏక రూప దుస్తులు, మెప్మా మహిళా సంఘాల సభ్యులు 20సంఘాలకు రూ.2కోట్ల30 లక్షల50వేల బ్యాంక్ లింకేజి చెక్కును అందజేశారు. అంతకుముందు డిసెంబర్ 3న తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, అధికారులు , వార్డు కౌన్సిలర్లు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా దివ్యాంగుల హక్కుల దినోత్సవం

వనపర్తిలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

గోపాల్‌పేట ఎమ్మార్సీ భవనం వద్ద దివ్యాంగులతో ఎంఈవో శ్రీనివాసులు

వనపర్తి టౌన్/మల్దకల్/గోపాల్‌పేట, డిసెంబర్ 3 : ప్రపంచ దివాంగుల హక్కుల దినోత్సవాన్ని మంగళవారం వనపర్తి , జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఆయా మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంఈవో మద్దిలేటి ఆధ్వర్యంలో దివ్యాంగులకు క్యారమ్స్, రన్నింగ్ పోటీలు, కుర్చీల ఆట నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. గోపాల్‌పేట మండలకేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మంగళవారం ఎంఈవో శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. పెద్దమందడి మండలకేంద్రంలో ఎంఈవో బాణం విష్ణు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి 30 మంది దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు స్టీల్ లంచ్ బాక్స్‌లను వరల్డ్ డిజేబుల్ డే సందర్భంగా అందజేశారు. మల్దకల్ లో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల ర్యాలీ నిర్వహించారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి

వనపర్తి టౌన్/ ఖిల్లాఘణపురం/ గోపాల్‌పేట, డిసెంబర్ 3 : తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ వీరుడు శ్రీకాంతాచారి వర్ధంతి మంగళవారం వనపర్తి జిల్లాలో ఆయా మండల కేంద్రాల్లో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వనపర్తి జిల్లా కేంద్రం లో స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ,ఖిల్లా ఘణపురం బస్టాండ్ ఆవరణలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో, గోపాల్‌పేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. గోపాల్‌పేట మండలకేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మౌనం పాటించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గోపాల్‌పేట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు, గ్రామ అధ్యక్షుడు గుండ్రాతి రాజేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ స్వామిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ మతీన్, నాయకులు శ్రావణ్‌కుమార్, శరత్ బాబు, సురేందర్, కాశీనాథ్, మణ్యెం నాయక్, గోపాల్, యాదగిరి, మన్సూర్, శ్రీకాంత్, శ్రీను, బ్రహ్మచారి, లక్ష్మయ్య, వెంకటరాములు, వెంకటేశ్, కుర్మయ్య, బాలయ్య, బక్కన్న ,మహనీయుల స్ఫూర్తి వేదిక నాయకులు రాజారాం ప్రకాశ్, గిరిరాజాచారి, నాయకంటి నర్సింహులు, బండలయ్య, నాగరాజు, దేవన్ననాయుడు, బాలేమియా, తిరుపతయ్య, మద్దిలేటి, మాజీ ఉప సర్పంచ్ బుచ్చిబాబు గౌడ్, మాల గోపి, విజయ్‌కుమార్, నరేందర్, శంకర్, లక్ష్మయ్య, ప్రసాద్, తానాజి, నర్సింహ, సేవ్యా పాల్గొన్నారు.


గోపాల్‌పేటలో అమరవీరుల స్తూపం వద్ద శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శివబాలాజీ దవాఖాన సీజ్

గద్వాల టౌన్/గద్వాల అర్బన్ డిసెంబర్ 3: కలెక్టర్ ఆదేశాల మేరకు శివ బాలాజీ దవాఖానను సీజ్ చేసినట్లు ఇన్‌చార్జి డీఎం హెచ్‌వో సిద్ధప్ప చెప్పారు. అయిజకు చెందిన కవిత ముక్కుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం దవాఖానలో చేరింది. కవితకు ఆపరేషన్ నిర్వహించే క్రమంలో మత్తు మందు ఇంజెక్షన్ వికటించి మృతి చెందిందని ఆమె బంధువులు ఆరోపిస్తూ సోమవారం ధర్నా నిర్వహించి దవాఖాన వర్గాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన దవాఖానకు తనిఖీ చేసి డైరెక్టర్‌కు నోటీసులు జారీ చేశారు. ఇచ్చిన నోటీసులకు వివరణ ఇచ్చే వరకు దవాఖానకు సీజ్ చేశామని తెలిపారు. ఆయన వెంట అధికారులు మధుసూదన్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, నర్సయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాలియేటివ్‌కేర్ అడ్మిషన్లు పెంచాలి

గద్వాలటౌన్, డిసెంబర్ 3: పాలియేటివ్ కేర్ సెంటర్‌లో అడ్మిషన్లను పెంచాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్దప్ప సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా దవాఖానలో మంగళవారం పాలియేటివ్‌కేర్, ఎల్డర్, మెంటల్ హెల్త్ క్లీనిక్, ఎన్సీడీ క్లీనిక్, సర్వైకల్ స్క్రినింగ్ సంబంధిత డాక్టర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రోగుల వివరాలు తెలుసుకుని అవసరమైన వారికి అడ్మిన్ చేసుకుని చికిత్స అందించాలని సూచించారు. సమావేశంలో డాక్టర్లు వంశీ, ప్రదీప్‌కుమార్, డీపీసీ శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

గద్వాలటౌన్, డిసెంబర్ 3 : ప్రజా విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 5, 6వ తేదీల్లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే విజయోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా చేనేత, జౌళి శాఖ సంచాలకుడు గోవిందయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. 5వ తేదీ కలెక్టరేట్‌లో, 6వ తేదీ రాజోళిలోని రైతు వేదికలో ఉత్సవాలను నిర్వహిస్తారని తెలిపారు. ఉత్సవాల్లో కలెక్టర్ తోపాటు ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులతో చేనేత ఫ్యాషన్ షో నిర్వహిస్తారని తెలిపారు. అలాగే పది మంది సీనియర్ చేనేత కళాకారులకు సన్మానిస్తారని తెలిపారు. చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ పథకం కింద చెక్కులను అందజేస్తారని తెలిపారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 3 : రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని తెలంగాణ రైతు సంఘం జోగుళాంబ జిల్లా అధ్యక్షుడు బీకే ఈదన్న డిమాండ్ చేశారు. మంగళవారం అలంపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే అర్హులైన 48లక్షల మంది రైతాంగానికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 23లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసి రుణమాఫీ పూర్తయ్యిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 18లక్షల మంది రైతులు రుణమాఫీ పథకం లబ్ధి చేకూరలేదని ఆరోపించారు. సీఎం మాత్రం రుణమాఫీ ప్రక్రియ పూర్తియిందని అనడం సరైనది కాదని తక్షణమే ప్రభుత్వం రుణమాఫీపై పునరాలోచన చేసి మిగిలి పోయిన రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు తిరుపాలు, గణేశ్, ఖాజా హుస్సేన్, మద్దిలేటి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

ధరూరు, డిసెంబర్ 3 : ఇటిక్యాల తాసీల్దార్‌పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే రిమాండ్‌కు తరలించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మణికుమార్ డిమాండ్ చేశారు. ధరూరు తాసీల్దార్ వెంకటేశ్వర్లుకు మంగళవారం ఆయన నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాధికారులపై దాడులు జరిగినా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం హేయమైన చర్యగా ఆయన తెలిపారు. నిందితులను రిమాండ్‌కు పంపకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని హెచ్చరించారు.

అయిజ మండలంలో..

అయిజ, డిసెంబర్ 3 : ఇటిక్యాల తాసీల్దార్‌పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని అయిజ తాసీల్దార్ జ్యోతిని బీఎస్పీ నాయకులు వర్మతేజ, రాజారత్నం కోరారు. ఈ మేరకు మంగళవారం తాసీల్దార్ జ్యోతికి వినతి పత్రం అందజేశారు. దాడిపై డీఎస్పీ విచారణ చేపట్టినప్పటికీ నిందితులను అరెస్టు చేయడంలో తాత్సారం చేస్తున్నారని, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

పెబ్బేరు, డిసెంబర్ 3 : పెబ్బేరు మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కార్మికులు, పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి మాట్లాడుతూ ముఖ్యంగా పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ గణేశ్‌బాబు, కౌన్సిలర్లు సువర్ణ, పద్మ, వైద్యాధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో వైద్య శిబిరంలో పాల్గొన్న చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్